నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





కర్నూలు | నంద్యాల
సోమవారం | 30 డిసెంబరు 2024 పేజీలు 8

# సూర్యుని కమ్మేసిన పొగ మంచు

- ఆందోళనలో రైతులు


పొగమంచు కమ్ముకున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నిన్నటిదాకా ఏదో ఒక తుఫాన్‌తో రైతన్న లనుఅతలాకుతలం చేసిమరువక ముందే, ఆదివారం తెల్లవారుజాము నుండి పొగ మంచుతో, పంట పొలాలను కమ్మేయడం తో రైతన్నలు ఆందోళన గురవుతున్నారు. వివరాల మేరకు, రబీలో మినుము, శోద్ధ, శనిగ, కంది పంటల ను సాగు చేశారు. ఈ పంటలను మొగలి ( పొగ మంచు ) రూపంలో పైర్లను కమ్ముకున్నాయి. దీంతో తెగుళ్లు ఎక్కువయ్యి రైతులు ఆందోళన గురి కావలసి వస్తుంది.ఖరీఫ్ సాగుచేసిన పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాన్ రూపంలో పంటలన్నీ మిగతా 2లో

## మెరుగైన పోలీసింగ్‌తో
# నేరాలు తగ్గుదల

- కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్
- 35.85 శాతం ఈ సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గింది
- లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారాలు
- వివరాలు వెల్లడించిన కర్నూలు జిల్లా ఎస్పీ


కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా పోలీసులు సమర్ధ వంతంగా పనిచేయడం వల్ల 2024లో నేరాలు గణనీ యంగా తగ్గాయని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 2024 నేర గణాంకాలను జిల్లా పోలీసు కార్యా లయంలో మీడియాకు తెలిపారు.

**నేరాల తగ్గుదల:** 2023లో 7,877 కేసులు నమోదైతే 2024లో 5,0 53కేసులు నమోదై నట్లు తెలిపారు. 2024లో 35.85శాతం ఈ సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గింది.

**హత్యలు, హత్యయత్నం, కిడ్నాప్ కేసులు:** గత సంవత్సరంలో హత్యలు 38, హత్యయత్నం కేసులు 48, కిడ్నాప్ కేసులు 15నమోదు కాగా ఈ ఏడాది హత్యలు 31, హత్యయత్నం కేసులు39, కిడ్నాప్‌కేసులు 15 నమోదయ్యాయి.

**ప్రాపర్టీ నేరాలు:** 2024లో మొత్తం పాపర్టీ రూ. 5,65,02,791కోల్పోయిన ట్లు తెలిపారు. 65.05శాతం రికవరీ చేశారు.

- 2023లో రాబరీ కేసులు, 2024లో 4కేసులు నమోదయ్యాయి.
- 2023లో 149 కేసులు నమోదు కాగా, 2024లో 138కేసులు నమోదయ్యాయి
- 2023లో 27పగటి దొంగతనాల కేసు నమోదు కాగా, 2024లో 25కేసులు నమోదయ్యాయి.
- రాత్రి దొంగతనాలు గత ఏడాది 122కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 113 కేసులు నమోదయ్యాయి.

మిగతా 2లో

## ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
# ఛైర్మెన్ రేసులో హేమాహేమీలు


తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి చిన్న హ్యేట శేషగిరి


మాజీ ఎంపిపి బిల్లేకల్లు వెంకటేష్


మాజీ ఎంపిటిసి చెన్నంగి నరసప్ప


లీగల్ సెల్ నాయకులు మొలగవల్లి జనార్దన్

- మార్కెట్ యార్డు ఛైర్మెన్‌ని ఎస్సీ జనరల్‌గా రిజర్వు చేసిన టీడీపీ ప్రభుత్వం
- బరిలో చిన్నహాట శేషగిరి, బిల్లేకల్లు వెంకటేష్, నరసప్ప, నాయవాది జనార్ధన్‌లు..

**ఆలూరు,మేజర్ న్యూస్ః** ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవిని ఎస్సీ జనరల్‌గా ప్రభుత్వం రిజర్వు చేయడంతో ఎస్సీ సామాజిక వ ర్గానికి చెందిన హేమాహేమీలైన టిడిపి నాయకులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఆలూరు నియోజకవర్గం లో వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి గతంలో బిసిలకు కేటాయించారు.గతంలో టిడిపి ప్రభుత్వ హాయంలో యాదవ్,కురువ వర్గాలకు చెందిన రాంనాథ్ యాదవ్,కురువ జయరాం లను ఎంపిక చేయగా వైసిపి ప్రభుత్వంలో జనరల్ మహిళాగా మొదట ఎంపిక చేయగా, రెండవ సారి బిసిలకు కేటాయించారు.అయితే ఈసారి నియోజక వర్గంలో ఓసి,బిసిల నుండి గట్టి పోటి ఉం డడంతో ఎస్సీలకు కేటాయించినట్లు తెలుస్తుం ది.ప్రధానంగా ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పడినప్పటినుండి ఇంతవరకు ఎస్సీలకు కేటాయించినట్లు లేదు. ఎస్సీ జనర ల్‌గా ప్రభుత్వం రిజర్వు చేయడంతో ఆశావా హులు అప్పుడే ఆయా అధినాయకులను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు.నియోజకవర్గంలో వ్యవసా యమార్కెట్ కమిటిరేసులో ప్రధానంగా ఐదుగురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం.

**చిన్నహ్యేట శేషగిరి(రాష్ట్ర తెలుగుయువత మాజీ కార్యదర్శి) :** హొలగుంద మండలం చిన్నహ్యేట గ్రామానికి చెందిన సంజీవప్ప కుమారుడు సి.హెచ్ శేషగిరి విద్యార్థి దశ నుండి రాజకీయాలపై ఎక్కువ ఆశక్తి కనబరిచారు.విద్యార్థి దశలో నాయకుడిగా అనంతరం 1990లో స్వచ్ఛందసేవకుడిగా , మిగతా 2లో

# 31న పోలీసు యాక్ట్ అమలు


మాట్లాడుతున్న డీఎస్పీ జె.బాబుప్రసాద్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుం దని కర్నూలు పట్టణ డీఎస్పీ జె. బాబుప్రసాద్ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు.డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. రోడ్లపై కాని, రోడ్ల జంక్షన్‌లలో గాని ఎలాంటి బాణసంచా పేల్చరా దన్నారు. మిగతా 2లో

## 8లో కలెక్టర్ గారూ..
## మా గ్రామం వైపు చూడండి

## విద్యుత్ ఛార్జీలు
# పెంచిన పాపం వైసీపీదే

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- నాడు వైసీపీ తప్పిదాలే నేడు ప్రజల పాలిట ఉరితాళ్లు


మాట్లాడుతున్న మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** విద్యుత్ చార్జీల ప్రభావం వైసీపీదేనని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019లో టీడీపీ అధికారంలోకి దిగిపోయే సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో మిగులు విద్యుత్ లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి అవినీతి అసమర్ధ విధానాల వల్లే నేడు రాష్ట్ర ప్రజలు మిగతా 2లో

# మంత్రి ఫరూక్ నిరాడంబరత..

- పూలదండలు,బోకేలు ,శాలువలు తేవద్దు..
- విద్యార్ధులకు అవసరమయ్యే సామాగ్రిని తీసుకురండి
- నూతన సంవత్సర స్వాగతానికి కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చిన మంత్రి


మంత్రి ఎన్‌ఎండీ. ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో హంగు అర్భాటాలు లేకుండా నిరాడం బర తత్వంతో రాజకీయాల్లో ఉన్న అతి కొద్ది మందిలో ముం దు వరసలో ఉండే నాయకుడు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో వివిధ మంత్రి పదవులు, శాసన మండలి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో మిగతా 2లో

సూర్య

సోమవారం | 30 డిసెంబరు 2024

# ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రేసులో హేమాహేమీలు..

(మొదటి పేజి తరువాయి)

1999లో క్రియాశీలక సభ్యుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన శేషగిరి 2004లో ఎస్సీ రిజర్వుడు ఎంఎల్ఏగా తన పేరును పరిశీలనలోకి చంద్రబాబు నాయుడు తీసుకున్నట్లు తెలిసింది. అనంతరం 2014లో, 2019,2024లో టిడిపి అభ్యర్థులు ముఖ్యంగా వీరభద్రగౌడు విజయానికి కృషి చేశారు. అలాగే బనగానపల్లె,మంత్రాలయం పరిశీలకులుగా పనిచేశారు. అలాగే ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల్లో కూడా కీలక పాత్ర పోషించారు. బిసిలలో తనకు పట్టుందని తెలుపుతూ మొదటి సారి టిడిపి నాయకులు తనకు ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని,ఆలూరు టిడిపి నాయకులను కోరుతున్నారు.

**బిల్లేకల్లు వెంకటేష్ ,మాజీ ఎంపిపి ఆస్పరి:** ఆస్పరి మండలం బిల్లేకల్లుకె చెందిన వెంకటేష్ గతంలో సర్పంచుగా,మాజీ ఎంపిపిగా పనిచేశారు. టిడిపి ప్రభుత్వం హాయంలో వివాద రహితుడిగా పేరొందిన వెంకటేష్ టిడిపి నాయకులు తనకు సహకరిస్తే మార్కెట్ యార్డు చైర్మన్‌గా సేవలందిస్తానని తెలిపారు. గతంలో ఆస్పరి మండలంలో జడ్పిటిసి,ఎంపిపిలుగా పలువురిని గెలిపించుటలో కీలకపాత్ర పోషించారు.

**చెన్నంగి నరసప్ప:** ఆలూరు గ్రామ ఎంపిటిసిగా,సర్పంచ్‌గా పోటీ చేసినవ ఇజయం సాదించిన నరసప్ప గత ఎన్నికల్లో ఎంపిపిగా బరిలో ఉన్న చంద్రబాబు పిలుపుమేరకు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే సర్పంచ్‌గా ఆలూరు పట్టణంలో రూర్బన్ నిదులకింద పలు కాలనీలలో సిసి రోడ్లు వేసి మన్ననలు పొందారు. తనకు మార్కెట్ యార్డు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

**మొలగవల్లి జనార్దన్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన న్యాయవాది జనార్దన్ టిడిపి లీగల్ సెల్ జిల్లా నాయకులుగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యావంతుడైన జనార్దన్ మండలంలో మొలగవల్లి గ్రామానికి చెందిన ఎస్సీ వర్గానికి చెందిన నాయకుడు. గత కొన్నేళ్లుగా మొలగవల్లి,ఆలూరు మండలంలో పలు గ్రామాలలో టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. చాలా ఏళ్లుగా టిడిపి అభ్యర్థుల విజయానికి కృసి చేసినా ఎప్పుడూ పదవిని ఆశించలేదని తనకు ఎస్సీ రిజర్వు స్థానంలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అలాగే ఇంకా నియోజకవర్గంలో గతంలో ఎంపిపిగా బరిలో నిలిచి ఓడిన కొమ్ము రామాంజినేయులు, కత్తి రామాంజినేయులు,హత్తిబెలగల్ మాల ఈరన్నలతో పాటు పలువురు అశావాహులు బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఆలూరు నియోజకవర్గానికి చెందిన టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు, మాజీ ఇంచార్జులు కోట్ల సుజాతమ్మ,వైకుంఠం శివప్రసాద్,కప్పట్రాళ్ల బొజ్జమ్మ తదితర నాయకులు ఆశీస్సులు ఎవరికి ఉన్నాయో రాబోయే కాలంలో ప్రజలు నిర్ణయిస్తారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం వైసీపీదే

(మొదటి పేజి తరువాయి)

డిస్కంలపై 1కోటి29లక్షల503కోట్లు అదనపు భారం పడిందన్నారు. నాడు ఒక్క ఛాన్స్ అని జాలిపడి అధికారం కట్టబెట్టినందుకే ఐదేళ్ల పాలనలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని తెలిపారు. ప్రజల సొమ్మును అప్పనంగా బినామి కంపెనీలకు దోచిపెట్టేందుకు విద్యుత్ లోటును సృష్టించి అస్మదియుల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారన్నారు. వైసీపీ హయాంలో జెన్‌కో పూర్తిగా సర్వనాశనం అయ్యిందని నాడు పీపీఎలు రద్దు చేయడం ద్వార సౌర విద్యుత్ పెట్టుబడిదారులను ఎదురించి రాష్ట్రం నుంచి వెళ్లగొట్టడంతో రాష్ట్రంలో 10వేల మెగావాట్ల పునరుద్వాదక ప్రాజెక్టులు కోల్పోయామన్నారు. రెండు సంవత్సరాల క్రితమే విద్యుత్ చార్జీలను జగన్ మోహన్ రెడ్డి పెంచాలని ఈ.ఆర్.సిని కోరిన మాట వాస్తవమా కాదా అన్నారు. విద్యుత్ చార్జీల పెంపును వాయిదా వేస్తూ వచ్చి చివరకు కమీషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలివ్వడమే ఇందుకు కారణమన్నారు. 2021 – 2022 ఎపీ ఈ.ఆర్.సి ఆమోదించిన ట్రూ అప్ చార్జీలు 3082కోట్లు అదనపు భారం ప్రజలపై వేసింది ఎవరన్నారు. 2022–2023, 2023–2024 గాను 17083కోట్లు ట్రూ అప్ చార్జీలు వేసి నేడు కబుర్లు చెప్పడం ఎంత వరకు సరైందో వైసీపీ నేతలే సమాధానం చెప్పాలన్నారు. సామాన్య ప్రజానికంపై అదనపు విద్యుత్ చార్జీల భారం వేసి అయ్యే పాపం అంటూ జాలి చూపడం సరైందేనా అని ప్రశ్నించారు. దొంగె దొంగ అన్నట్లు విద్యుత్ భారం వేసి నేడు ధర్నాలు చేయమని చెప్పడం స్థానిక నాయకులు తానా అంటే తందానా అంటూ ధర్నాలు, రాస్తారోకోలు అంటూ హడావుడి చేయడం ఇటువంటి రాజకీయాలను ప్రజలను హర్షించరనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. నాడు చేసిన తప్పులకు నేడు ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రిని విమర్శించడం రాజకీయ అవకాశం కాదా అని ప్రశ్నించారు. జగన్ తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తించుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 11సీట్లు ఇచ్చి ప్రక్కన బెట్టినా అదే చౌకబాబు రాజకీయాలు చేస్తే ప్రజాగ్రహానికి గురై రాజకీయంగా కనుమరుగై పోతారనే విషయం వైసీపీ నాయకులు గుర్తించుకోవాలన్నారు.

# మంత్రి ఫరూక్ నిరాడంబరత..

(మొదటి పేజి తరువాయి)

కూడా తనకు 2+2 గన్‌మెన్ల భద్రత అవసరం లేదని వెనక్కి పంపిన ప్రజాప్రతినిధిగా, పోలీసు ఉన్నతాధికారుల విధి నిర్వహణ ఒత్తిడి మేరకు కేవలం ఒక్క గన్‌మెన్ చాలు అంటూ నిరాడంబరత చాటుకున్న వ్యక్తిగా ఎన్ఎండీ ఫరూక్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలోనే 2025 ఆంగ్ల నామ నూతన సంవత్సర వేడుకల స్వాగతానికి తన వద్దకు వచ్చే నాయకులు, అనుచరులు, వివిధ ప్రభుత్వ శఋూఖల అధికార యంత్రాంగానికి నిరాడంబరత్వంతో కూడిన ఫరూక్ ఇచ్చిన ఓ పిలుపుఆకర్షిస్తోంది. కొత్త సంవత్సరం సందర్భంగా నంద్యాలలో మంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చి తనకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే వారంతా ఖర్చుతో కూడుకున్న పూలదండలు, బొకేలు, ఖరీదైన స్వీట్లు, పండ్లు, శాలువలు తీసుకురావద్దని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. వీటిల్లో ఏ ఒక్కటి, రెండు తెచ్చినా రూ.500 నుంచి రూ.1000కి మించి ఒక్కొక్కరికి ఖర్చు అవుతుందని, కేవలం నిమిషాల వ్యవధిలో దండలు, బొకేలు ఇలాంటి వన్నీ నేలపాలు కావడం, ఖర్చు వృధా తప్ప ఏలాంటి ఉపయోగం లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పూల దండలు, బొకేలు లాంటి వాటిని తన వద్దకు తేవద్దని, అందుకు ప్రతిగా తెచ్చే స్థోమత కలిగిన వారంతా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్లు, స్కెచ్ పెన్నుల సెట్లు, పెన్సిళ్లు, రబ్బర్లు లాంటివి డజన్లు డజన్లుగా సెట్లుగా తీసుకు వస్తే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక స్థోమత కలిగిన వారు కంప్యూటర్లు అందజేస్తే పేద విద్యార్థులకు అండగా నిలిచిన వారవుతారని, కొత్త సంవత్సరం వేళ దుబారా ఖర్చులకు పోరాదని మంత్రి పరూక్ సూచించారు.

**జనవరి 1న టపాసులు పూర్తిగా నిషేదం:** జనవరి 1వ తేదీన నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయం రాజ్ థియేటర్ వద్ద టపాకాయలు కాల్చవద్దని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులకు సూచించారు. భారత మాజీ ప్రధాని,ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాపదినాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త సంవత్సరం మొదటి రోజున క్యాంపు కార్యాలయం వద్ద టపాకాయలు కాల్చడం, కేకులు కట్ చేసే కార్యక్రమాలు, పూలదండలు, శాలువాలతో సన్మానాలు పూర్తిగా చేయరాదని నిర్ణయించారు.

## సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్ఐ రమేష్‌రెడ్డి

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** చాగలమర్రి పోలీసు స్టేషన్లో వివిధ కేసులలో ముద్దాయిలుగా నమోదైన వారిని ఎస్ఐ రమేష్రెడ్డి ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉన్న వారు సత్ప్రవర్తనతో మేలగాలని హెచ్చరించారు. మండలంలో వివిధకేసులలో ప్రమేయం ఉన్న 140 మందిపై రౌడీషీట్లు ఉన్నాయన్నారు. వీరిపై కోర్టులో కేసులు విచారణ జరుగుతున్నందున వారిపై ఉన్న కేసులు కొట్టివేయబడి, వారు సత్ప్రవర్తనతో మేలగితే వారిపై ఉన్న రౌడీషీట్లను తోలగిస్తామన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలుచేపడతామని వారిని ఎస్ఐ రమేష్రెడ్డి హెచ్చరించారు.



నుమానితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై

# మెరుగైన పోలీసింగ్‌తో నేరాల తగ్గుదల

(మొదటి పేజి తరువాయి)

- 2023లో 499రోడ్డు ప్రమాదాలు జరుగగా, 2024లో 523ప్రమాదాలు జరిగాయి.
- 2023లో ఎస్సీఎస్టీ కేసులు 152లు నమోదు కాగా, 2024లో 118కేసులు నమోదయ్యాయి.
- 2023లో 41సైబర్‌కేసులు నమోదు కాగా, 2024లో 104కేసులు నమోదయ్యాయి.
- 2024లో 56 సోషల్ మీడియా నేరాలు నమోదయ్యాయి.
- 2024లో నాలుగు విడతలుగా జరిగిన లోక్‌అదాలత్‌లో 3200కేసులను పరిష్కరించారు. కర్నూలు జిల్లాకు 3వ లోక్‌అదాలత్‌లో రాష్ట్రలలోనే 3వ స్థానంల, 4వ లోక్‌అదాలత్‌తో రాష్ట్రంలోనే మొదటి స్థానం లభించింది.
- 2024లో 65మట్కా కేసులలో 162మందిని అరెస్టు చేశారు.
- 2024లో 252పేకాట కేసుల్లో 1,251మందిని అరెస్టు చేసి రూ.72లక్షల నగదు సీజ్ చేశారు.
- 2024లో క్రికెట్ బెట్టింగ్ మూడు కేసుల్లో 31మందిని అరెస్టు చేసి రూ.6.50లక్షలు సీజ్ చేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుసేన్‌పీరా, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

# సూర్యుని కమ్మేసిన పొగ మంచు

(మొదటి పేజి తరువాయి)



పంట పొలాలను, రోడ్లను కమ్మేసిన పొగ మంచు

తడిసి పోయాయి. వాటిని ఆరబెట్టుకొని అమ్ముకొని రబీలో పంటలు సాగు చేసి పంటలు పండించుకుందామనే ఆశతో ఉన్న రైతన్నకు కురిసిన మొగలి (పొగమంచు)తో నిరాశ ఎదురైంది. ఈ మొగలి వల్ల భారీగా నష్టపోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉదయమున సూర్యుడు కనిపించకుండానే పొగ మంచు కమ్మి వేయడం, రోడ్లను, పంట పొలాలను పూర్తిగా కమేసింది. రబి లో వేసిన పంటలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఈ మొగలి ఇబ్బందులు గురిచేస్తుందని రైతులు వాపోతున్నారు.

# 31న పోలీసు యాక్ట్ అమలు

(మొదటి పేజి తరువాయి)

మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానా లేక 6నెలల జైలు శిక్ష ఉంటుందన్నారు. మద్యం షాపులు గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి ఉంచాలన్నారు. మైనర్లు వాహనాన్ని నడపకూడదన్నారు. వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల అసభ్యకరంగా, అమర్యాదగా ప్రవర్తించరాదన్నారు. ఎవరైనా నూతన సంవత్సర ఈవెంట్స్ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ముందుగా కర్నూలు ఎస్‌డీపీవో అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లపై ట్రాఫిక్ జామ్ చేసి కేకులు కట్ చేయకూడదన్నారు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# చిన్న కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కే శవ్**

**కర్నూల్ నగరం, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వారిని ఇబ్బదులకు గురి చేసిందని కూ టమి ప్రభుత్వం చిన్న కాంటాక్టర్ల కు మొదటి ప్రాదాన్యత ఇచ్చి బిల్లులను చెల్లిస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆదివారం స్థానిక జి ఆర్ సి పంక్షన్ హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో పాల్గొని డైరీని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కర్నూల్, నంద్యాల ఎంపిలు బస్తి పాటి నాగరాజు, బైరెడ్డి శభరీ,ఎంఎల్ఏలు గౌరు చరిత రెడ్డి, విష్ణు కుమార్ రాజ్, రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్, కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేణు గోపాల్, సభ్యులు రంగయ్య, రంగస్వామి, రంగన్న, శివ, ఇతర కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




డైరీని ఆవిష్కరిస్తున్న దృశం

# స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలి

ఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్



ఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు కూడా 40శాతం జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులకు సంబంధించిన జీఓలను పునరుద్ధరించి పదోన్నతులను ఇవ్వాలని ఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల విద్యలో వివాదాస్పదంగా ఉన్న జీవో 117 ను రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికే ప్రకటించారని, అలాగే జూనియర్ కళాశాలలో పోస్టుల భర్తీలో వివాదాస్పద మవుతున్న జీవో 223 ను కూడా రద్దుచేయాలన్నారు. 1993లో తీసుకు వచ్చిన 302 జీవో ప్రకారం ప్రభుత్వ,పంచాయతీరాజ్, మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సీనియర్ స్కూలు అసిస్టెంట్లను 40శాతం జూనియర్ లెక్చరర్లు గా భర్తీ చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆ నిబంధనను గతంలో తొలగించారని తిరిగి పునరుద్ధరించి పదోన్నతులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణి కుపేంద్రుడు మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయడం వలన అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉందని ఇప్పటికే కార్పొరేట్, ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తూ తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బాగా ఉపయోగపడతాయన్నారు. హై స్కూల్ ప్లస్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్పు చేసి ప్రస్తుతం అక్కడ పని చేస్తున్న పీజీటీలను జూనియర్ లెక్చరర్లుగా నామకరణం చేసి క్రమబద్ధీకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు చింతకుంట్ల నాగరాజు మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం బడులు తెరిచే నాటికి కొత్త టీచర్లు కొలువుదీరేలా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలచేసి ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు సభ్యులు కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఏపీలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కర్నూలు రీజినల్ కో-ఆర్డినేటర్ ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశంలో మొట్టమొదటిది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అని




మాట్లాడుతున్న ఓబులేసు

తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఉమ్మడి రాష్ట్రాలకు హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి కార్యకలాపాలు జరిగేవన్నారు. ఇప్పుడు తాత్కలికంగా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పూర్తిగా ఏపీలో ఎలాంటి నోటిఫికేషన్ లేవన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు హనుమంతప్ప, ఘనరెడ్డి, మురళీధర్, బడేసాబ్ పాల్గొన్నారు.

# శాలివాహనులు ఐక్యమత్యంతో హక్కులు సాధించుకోవాలి

శాలివాహనుల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ
శాలివాహనుల సంఘం పెద్దలు



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న శాలివాహన సంఘం నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** శాలివాహనులు పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలని శాలివాహన సంఘం అధ్యక్షుడు కుమ్మరి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి ఓబులేసు, కుమ్మరి శేషఫణిలు పిలుపునిచ్చారు. ఆదివారం అహోబిలం కుమ్మరుల అన్నదాన సత్రం 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను డోన్ పాతపేటలోని శ్రీరాముల దేవాలయం ప్రాంగణం నందు శాలివాహనుల సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో అనేకమంది శాలివాహనులు(కుమ్మరులు) ఉన్నారని, చాలామంది కులవృత్తి అయిన కుండలను తయారు చేస్తూ వాటిని విక్రయిస్తూ వచ్చిన సంపాదనతో కుటుంబాలను పోషించుకుంటూ జీవిస్తున్నారన్నారు. అలాగే కుమ్మరులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారుతున్నా పేదరికంలో ఉన్న శాలివాహనుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలైన శాలివాహనులను గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు, ఇల్లు లేని నిరుపేద కుమ్మరులకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అహోబిలం అన్నదాన సత్రం ఉపాధ్యక్షుడు కోటకొండకు చెందిన కె.మధు, డోన్ పట్టణం శాలివాహన సంఘం నాయకులు జేసి.ఆంజనేయులు, వంటల నాగరాజు, కె.మహేష్, లక్ష్మినరసింహయ్య, కె.మునిస్వామిలు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పేద మహిళల ఆర్థిక అభివృద్దే ఇన్నర్ వీల్ క్లబ్ లక్ష్యమని ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ సుష్మ పతంగి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ భవనంలో ఆదివారం ఆళ్లగడ్డ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణి అధ్యక్షతన ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ సుష్మ పతంగి పేద మహిళలకు రెండు కుట్టుమిషన్లు, 30 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుష్మ పతంగి మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఇన్నర్ క్లబ్ వారు చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఆళ్లగడ్డ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఉషారాణి మాట్లాడుతూ టీఎంసీ గాయత్రి దేవి, వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో ఒక కుట్టు మిషన్ ను, అలాగే బాలిరెడ్డి ఆర్థిక సహకారంతో మరొక కుట్టు మిషన్ ను పేద మహిళలకు అందజేశామన్నారు. బద్రిశెట్టి ధనిష్క పుట్టిన రోజు సందర్భంగా బద్రిశెట్టి కృష్ణకుమారి ఆర్థిక సహకారంతో 30 దుప్పట్లను పేదలకు అందజేశామన్నారు. పేద మహిళల అభ్యున్నతి కోసం ఇన్నర్ వీల్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలు జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు గాయత్రి దేవి, సభ్యులు సుజాత, కృష్ణకుమారి, కవిత, రాధ, ఉమ, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, టి.విజయ, సరోజ, జ్యోతి , విజయ తదితరులు పాల్గొన్నారు.




కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# సీఐ శాంతిలాల్, పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** న్యాయవాది వాల్మీకి శేషాద్రి చనిపోవడానికి కారణమైన సీఐ శాంతిలాల్, పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేయాలని కర్నూలు జిల్లా వాల్మీకి సంఘాలు, బహుజన సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని హోటల్ సూరజ్‌గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోవారు మాట్లాడారు. అనంతపురంలో సీనియర్ న్యాయవాది వాల్మీకి శేషాద్రిని మూడవ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ శాంతిలాల్ సివిల్ కేసు విషయంలో పలుమార్లు విచారణ చేసి దుర్భాలాషలాడటం వల్ల అతను స్టేషన్‌లో చనిపోయాడన్నారు. న్యాయవాది మృతికి కారణమైన సీఐను, పోలీసు సిబ్బందిని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు చంద్రచెర్ల హరి, తలారి క్రిష్ణనాయుడు, మద్దిలేటి, మండ్ల శేఖర్, రవిశంకర్‌నాయుడు, గోపాల్, శంకర్, మండ్ల మధు, మండ్ల శంకర్ పాల్గొన్నారు.

# కాటసానిని కలిసిన జిల్లా వైసీపీ బీసీ విభాగ అధ్యక్షుడు



కాటసాని రాంభూపాల్‌రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా వైసీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన రాఘవేంద్రనాయుడు ఆదివారం వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డిని పూలమాలలతో సత్కరి ంచారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయన్నారు. పార్టీలో బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు.

# ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఎస్సీ మహిళకు రిజర్వ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ చేయబడింది. గతంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీ పురుషులు, జనరల్ కు కేటాఇస్తూ వచ్చింది. కానీ ఈసారి ఎస్సీ మహిళకు కేటాయించడం ఇదే ప్రథమం. నంద్యాల జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. నంద్యాల ఓసి ఉమెన్, ఆళ్లగడ్డ ఓసి ఉమెన్, డోన్ బిసి ఉమెన్, నందికొట్కూరు ఓ సీ జనరల్, ఆత్మకూరు ఓసి జనరల్,బనగానపల్లె ఓసి జనరల్, కోవెలకుంట్ల ఓసి జనరల్, పాణ్యం బిసి ఉమెన్ లకు కేటాయించింది.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమాఅఖిలప్రియ ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీన పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు ప్రైవేటు కంపెనీలు యురేకా ఫర్బ్స్, అమరరాజా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్ , డిగ్రీ మరియు పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఇతర వివరాల కోసం 9701303790, 8790895790 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలియజేయడం జరిగింది.

# రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని నక్కిరామన్న భవన్‌లో ఫిబ్రవరి 6-9తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర మహాసభల లోగోను ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కిలెనిన్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ మహాసభల లోగోలను శ్రీకాకుళం రైతాంగం సాయుధ పోరాటం, లైట్‌హౌస్, స్వాతంత్ర సమరయోధులు సర్దార్‌భగత్‌సింగ్, పోరాట పిడికిలితో చేశామన్నారు. 7, 8 , 9వతేదీల్లో జరిగే ప్రతినిధుల సభలో 600మంది యువజన ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రణత్‌యాదవ్, సూర్యప్రతాప్, సుంకయ్య, రాధాక్రిష్ణ, మోటార్‌రాముడు, పులిశేఖర్, విజయ్, రజాక్, దివాకర్ పాల్గొన్నారు.



సూర్య
సోమవారం | 30 డిసెంబరు 2024

# నంద్యాల కవులను అభినందించిన మంత్రి సత్య కుమార్

**తెలుగు రచయితల సభల్లో నంద్యాల కవులకు ప్రశంసలు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పలు సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక సదస్సులల్లో పాల్గొంటూ భాషా సౌరభాలను భావితరాలకు అందిస్తున్న నంద్యాల కవులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అభినందించారు. ఆదివారం విజయవాడలో నిర్వహించిన ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు సత్య కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాహితీ మూర్తులు, ఉపాధ్యాయులు, భాషాభిమానులు తెలుగు సాహిత్య వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషా వికాసం, వైభవమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నంద్యాల కవులు అన్నెం శ్రీనివాసరెడ్డి, మహబూబ్ బాషా, నీలకంఠమాచారి, నీలం వెంకటేశ్వర్లు, శేషఫణి, కొప్పుల ప్రసాద్, నరేంద్ర, సతీష్,లింగమయ్య ఉపాధ్యాయ సంఘ నేతలు ముత్తోజు వీరబ్రహ్మం, చంద్రుడు, విట్టా రమేష్ లను మంత్రి సత్య కుమార్ సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్,మండలి బుద్ధ ప్రసాద్, అభినందించి సత్కరించారు. సత్కారం అందుకున్న నంద్యాల కవులను నంద్యాల సాహితీ సంస్థల నిర్వాహకులు అభినందించారు.

# విద్యుత్తు మీటర్లకు చలానా కట్టండి



మాట్లాడుతున్న ఏ ఈ షాజహాన్ (ఫైల్)

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న వంగలి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రజలు విద్యుత్ మీటర్ల కోసం చలానా కట్టుకోవాలని చాగలమర్రి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ మండల విద్యుత్ అధికారి షాజహాన్ కోరారు."కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పునరుద్ధరించండ" మేజర్ న్యూస్ లో వచ్చిన వార్తకు స్పందనగా ఆయన గ్రామాన్ని సందర్శించి కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరించాలంటే ఎస్సీ కాలనీలో వినియోగదారులందరూ విద్యుత్ మీటర్ల కోసం చలానా కట్టాలని కోరారు. కాలనీలో ఉండే ట్రాన్స్ఫార్మర్ను రిపేర్ చేస్తామని ఆయన తెలిపారు. మండలంలోని ఎస్సీ వినియోగదారులందరూ తమ గృహాలకు సూర్యగర్ సోలార్ విద్యుత్ను ఉపయోగించుకోవాలని కోరారు. సోలార్ విద్యుత్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

# బదిలీపై వెళ్ళిన పోలీసులకు ఘన సన్మానం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ సాదారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన ఐదుగురు సిబ్బందిని మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం వారిని ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఏఎస్ఐ రామకృష్ణుడు నంద్యాల టూటౌన్‌కు, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ నంద్యాల వన్‌టౌన్‌కు, రామకృష్ణ నంద్యాల టూటౌన్‌కు, పోలీస్ కానిస్టేబుళ్ళు రామ్మోహన్, నూర్‌బాషలు నంద్యాల వన్ టౌన్‌కు, రవీంద్రుడు నంద్యాల ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీ కాగా వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, శేఖర్, శేషు, నారాయణస్వామి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్ళి ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం

# మారకద్రవ్యాలు అమ్మితే చర్యలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ అంగళ్ల యాజమాన్యలకు మారకద్ర వ్యాలు ప్రజా విక్రయాలు జరుపుతే చర్యలు తప్పవని చాగలమర్రి ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు ఆదివారం చాగలమర్రి లోని అబ్లిమ జనరల్ స్టోర్‌ను తనిఖీ చేశారు. గుట్కా, హాన్స్,ఖైని వంటి మత్తును కల్గించే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మరకద్రవ్యాలు చిన్న పిల్లలకు, విద్యార్థులకు అమ్మడం, తద్వారా వారిని చెడు వ్యాసనాల వైపు మల్లించడం వంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. హెడ్ కానిసేబుల్ శంకరయ్య సిబ్బంది ఉన్నారు.



చాగలమర్రిలో చిల్లర అంగడిని తనిఖీ చేసిన ఎస్ఐ

# ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో బాగా పనిచేయాలి

**– జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**



ప్రశంసపత్రాలు అందజేస్తున్న ఎస్పీ



ప్రశంసపత్రాలు అందజేస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయడం వల్లే జిల్లాలో గణనీయంగా నేరాలు తగ్గాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో బాగా పనిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో ఎస్పీనేరసమీక్షసమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణతో ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్నారు. అనంతరం వివిధ కేసులలో, విధుల్లో ప్రతిభ కనబరచ పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుసేన్‌పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, డీఎస్పీలు బాబుప్రసాద్, శ్రీనివాస ఆచారి, వెంకటరామయ్య, ఉపేంద్రబాబు, సోమన్న, ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేయాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** నన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని వివిఆర్, రాగ మయూరి జగనన్న కాలనీలో నూతన అంగనవాడి కేంద్రాలను మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మూడు సంవత్సరాలు ఉండే ఐదు సంవత్సరాల బాలబాలికలకు కిశోర బాలికలకు మా ఏరియా పరిధిలో అంగన్వాడి కేంద్రాలు లేవని నన్నూరు గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో అంగన్వాడి కేంద్రం ఉన్నాయని మూడు కిలోమీటర్ల దూరం పోవడానికి వ్యయప్రయాసలతో కూడుకున్న పని కావడంతో మేము ఎటువంటి లబ్ధి పొందలేకపోతున్నామని మూడు కాలనీలకు సంబంధించి 600కు పైగా గృహాలు 2500 మంది జనాభా కలిగి ఉన్నామని కావున మాపై దయవుంచి మా ఏరియాలకు రెండు లేదా మూడు అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేయించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, కాజా,సర్కార్, విజయుడు, పలువురు గ్రామ టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రింగ్ ఫైట్ పోటీలు ప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరలలోని టీజీవీ కళ్యాణ మండపంలో ఆదివారం 8వ జాతీయ స్థాయి రింగ్ ఫైట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జాతీయ రింగ్ ఫైట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, ప్రభాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడేళ్లుగా వివిధ రాష్ట్రాల్లో జాతీయ స్థాయి పోటీలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా పోటీల్లో రాణించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ధర్మేంద్రగౌడ్, అబ్దుల్లాలు మాట్లాడుతూ 18రాష్ట్రాల నుంచి సబ్‌జూనియర్ జూనియర్, సీనియర్ బాలబాలికల విభాగాల్లో క్రీడాకారులు పోటీలకు హాజరైనట్లు తెలిపారు. రెండురోజులపాటు ఈ పోటీలు కొనసాగుతాయని తెలిపారు.



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో నేడు నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయం నందు నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి దరఖాస్తును నాణ్యతతో పరిష్కరిస్తామని తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.

# రూ.100ల సభ్యత్వంతో కుటుంబానికి ఆర్థిక భరోసా



సభ్యత్వ నమోదు కార్డును చూపిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేని విధంగా టీడీపీలో 80లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారని సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలను ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపపు ఉంటుందని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల కూరగాయల మార్కెట్‌లో హర్షద్, అజీమ్, అబ్బాస్, అన్వర్, మాబు, తదితరులు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదుకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇప్పటి వరకు 50వేల సభ్యత్వాన్ని నంద్యాలలో పూర్తి చేశామని తెలిపారు. మంత్రి ఫరూక్ గెలుపు వెను క ప్రతి కార్యకర్తల కష్టం ఉందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తిపాస్తులని పేర్కొన్నారు. రూ. 100లతో రెండేళ్లు సభ్యత్వం తీసుకుంటే ప్రమాదబీమా రూ. 5లక్షలు కుటుంబ సభ్యుల అవ సరాల కోసం ప్రమాదబీమా వస్తుందన్నారు. నియోజకవ ర్గంలోని టీడీపీ కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## నేడు నగర పాలకలో సమస్యల అర్జీలు స్వీకరణ

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్. రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రజలు తమ కాలనీల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

# మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ప్రముఖ వైద్యుడు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. ఆదివారం నగరంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్‌శర్మ మాట్లాడుతూ చిన్నారులను క్రీడల్లోత తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అప్పుడే వారు ఆ రంగంలో రాణిస్తారన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. యోగా, ధ్యానం, వ్యాయామం చేయడం వల్ల విద్యార్థులు మేలు జరుగుతుందన్నారు. అనంతరం శంకర్‌శర్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శిక్షకులు రామాంజనేయులు, చిన్న సుంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



డాక్టర్ శంకర్‌శర్మను సన్మానిస్తున్న దృశ్యం

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధి లోని అన్ని గ్రామ పంచాయతీలు, మజరా గ్రామాలలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబరు 31వ తేదీన ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీలు, మజరా గ్రామాలు డిసెంబరు 31వతేదీన నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఎక్కడా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా, ముఖ్యంగా యువత రాత్రి పూట వేగంగా బైకులు నడపరాదని, ఎవరికీ ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించినట్లైతే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, అందరూ సంతోషంగా, ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. జూపాడుబంగ్లా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మి నారాయణ

## జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా బెస్త శ్రీనివాసులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా బెస్త శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఆదివారం నగరంలోని బీసీ భవన్‌లో మత్స్యకారుల సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉలిందకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ బెస్తలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులు పాలక పార్టీలు కాలరాస్తున్నాయన్నారు. బెస్తలను ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప కనీసం వారికి రావాల్సిన రాజకీయ వాటాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నూతన జిల్లా అధ్యక్షులుగా కర్నూలు పట్టణానికి చెందిన బస్త గ్యాస్ శ్రీనివాసులు నియమించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌చార్జి మిడుతూరు శ్రీనివాసులు, ఆదోని బెస్త శేషన్న, టీడీపీ బీసీ సెల్ కర్నూలు కార్యదర్శి కొత్తిమీరా వెంకటేష్, మ్యారేజ్‌బ్యూరో అధ్యక్షుడు రాధాక్రిష్ణ, పరమేష్, బెస్త సత్యనారాయణ, నాగరాజు, నందకిషోర్, కన్నా పాల్గొన్నారు.

## బాలా అకాడమీ ప్రధానోపాధ్యాయురాలికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**


ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత

లక్షలాది ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందజేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నంద్యాల బాలా అకాడమీ ప్రధానో పాధ్యాయురాలు మాధవి లత ఎంపికయ్యారు. 2025 జనవరి 5న సావిత్రి బాయి పూలె జయంతి సందర్భంగా ఆమె పేరుతో ఈ జాతీయ ప్రతిభా అవార్డు అందజేయనున్నారు. ఈ సందర్భం గా విద్యా సంస్థల అధినేత రవి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తమ విద్యా సంస్థలకు ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మాధవి లతను అభినందించారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా– జిల్లా అధ్యక్షుడు పులిశేఖర్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్ అన్నారు. గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం తుగ్గలిలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం పేదల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదప్రజలకువ అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామన్నారు. పేద ప్రజల కోసం నిత్యం గ్రామస్థాయిలో పనిచేస్తున్న వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అందుకు వెల్ఫేర్ అసిస్టెంట్లు, ప్రభుత్వ ఉద్యోగులు తమకు సహక రించాలని ఆయన కోరారు.


జిల్లా అధ్యక్షుడు పులిశేఖర్

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ డిఎస్పీ కార్యాలయం ఆవరణలో సోమవారం హెల్మెట్ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ టౌన్ సీఐ చిరంజీవి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకంపై ప్రజలను అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందిచే పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జాతీయరహదారి 167Bలో బాధితులకు, కానాల, రైతునగరం గ్రామాల రైతుల కు న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. ఆది వారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల రైల్వే స్టేషన్ ప్రాంతంలోని చిరు వ్యాపారులకు రైల్వే అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు. వినతులు స్వీకరించిన అనంతరం కొన్ని సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. దశల వారిగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


వినతులు స్వీకరిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

# చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి

- స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి
- నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అనుశక్తి కన్నా యువ శక్తి మిన్న అని 2047 విజన్ లక్ష్యంగా యువత ముందుకు సాగాలని స్వామి వివేకా నంద చూపిన ఆదర్శ బాటలో యువత నడిచి దేశాభివృద్ధిలో భాగస్వా మ్యం కావాలని నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల రామకృష్ణా పిజి కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ 2024 ఉత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసర మని అన్నారు. చెడు అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకో వద్దని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి అన్ని రంగాల్లో నైపుణ్యం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శ్రీ రామకృష్ణా విద్యా సంస్థల్లో విలువలతో కూడిన విద్యను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉన్నత చదువు, సంస్కా రం, మనోధైర్యం ఎంతో అవసరమని అన్నారు. జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి, డైరెక్టర్ హేమంత్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి

## కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు

**నంద్యాల టౌన్,మేజర్‌న్యూస్:** జనవరి 11వ తేదీన నంద్యాలలో జరిగే ఉపాధ్యాయ ఉద్యమ నేత, మాజీ శాసనమండలి సభ్యులు కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ12వసంస్మరణసభనువిజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు, జిల్లా అధ్యక్షు లు బి.మాధవ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మఉపాధ్యాయ సంఘ నాయకుడిగా శ్రీకాకుళం లో జరిగిన గిరిజన రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని, పార్వతీ పురం కుట్ర కేసులో ఆయనను అరెస్ట్ చేసి రెండు సంవత్సరములు జైల్లో నిర్బంధించారని వారన్నారు. 1974లో ఉత్తరాంధ్ర ఉపాధ్యా య శాసనమండలి సభ్యులుగా ఎన్నికై 1985లో శాసన మండలి రద్దయ్యే వరకు 11 సంవత్సరాల పాటు శాసనమండలి సభ్యులుగా ఉన్నారని ఆ సమయంలో ప్రజల తాగునీరు, రైతుల సాగునీరు సమస్యలపై పోరాటాలు చేసి విజయం సాధించారని వారన్నారు. ఉపాధ్యాయులకు చారిత్రాత్మకమైన రీ గ్రూప్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం (అప్రయత్న పదోన్నతి పథకం) సాధించారని, ఈనాడు పనిచేస్తున్న ఉపాధ్యాయులు, పింఛన్దారులు పొందుతున్న ప్రయోజనాలను సాధించడంలో మార్పు బాలకృష్ణమ్మ కృషి ఎనలేనిదని వారన్నారు. కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగానే కాక ప్రజాతంత్ర ఉద్యమాలకు బాసటగా నిలిచారని, మన రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాస్వామ్య హక్కుల పోరాటాలలో, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న పేద, బడుగు, బలహీన. దళిత వర్గాల పోరాటాలలో, ప్రజాతంత్ర విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నారని వారన్నారు. కామ్రేడ్ మార్పు బాల కృష్ణమ్మ 83 సంవత్సరాలు పాటు అనేక ఉద్యమాలలో పాల్గొని తన జీవితాన్ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, దళితులకు, ఉపాధ్యాయులకు అంకితం చేసి 2013 జనవరి ఆరో తేదీన తుది శ్వాస విడిచారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ,రాష్ట్ర నాయకులు, మేధావులు హాజరవుతున్నారని, కావున జనవరి 11వ తేదీన నంద్యాలలో జరిగే మార్పు బాల కృష్ణమ్మ 12వ సంస్మరణ రాష్ట్ర సభను విజయవంతం చేయాలని ఉపాధ్యా యులకు, విద్యాభిమానులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సభ్యులు మల్లెల పుల్లయ్య, జి. లింగ మయ్య, ఎమ్. పవన్ కుమార్, ఆవుల మునిస్వామి, నాయకులు నగిరివెంకటేశ్వర్లు, టి.గోపాల్ రావు, మద్దిలేటి, మహబూబ్ బాషా, జయరాం, ఖలీల్, బాలస్వామి, గురువయ్య, కాశీం సాహెబ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారాల పాపం జగన్‌దే – ఎమ్మెల్యే బుడ్డా

– విద్యుత్ భారంపై చర్చకు వైసిపి నాయకులకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రజలపై విద్యుత్ భారం మోపింది జగన్ ప్రభుత్వమేనని, తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటని, దమ్ముంటే విద్యుత్ భారాలపై చర్చకు జగన్‌తో పాటు వైసిపి నాయకులు రావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుడ్డా పాత్రికేయులతో మాట్లాడుతూ ఐదేళ్ళ పాలన అంతా అవినీతిమయమని, జగన్ చెప్పే ప్రతి మాట అబద్ధమేనని, తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతు న్నారని మండిపడ్డారు. విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదేనని, దీనిపై చర్చకు జగన్ రెడ్డి, వైసిపి నాయకులకు ఉందా అని సవాల్ కు సిద్ధమ న్నారు.జగన్ చేతకాని పాలనతో ప్రజలపై విద్యుత్ భారం పడిందని, ఎవరి మీద ధర్నా చేస్తున్నారో వారికే తెలియదని అన్నారు. విద్యుత్ రంగంలో చేసిన అప్పులపై త పడిన వడ్డీ భారం రూ. 10, 892 కోట్లని జగన్ నిర్వాకం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందని మండిపడ్డారు. బటన్ నొక్కుడుతూ ప్రజలను మభ్యపెట్టి వారికి తెలియకుండా వారిపై విద్యుత్ లాంటి బండరాయిని వేసి నడ్డివిరిచారని, ప్రజలపై చవితి ప్రేమ చూపిస్తు తిరిగి ధర్నాలకు దిగడం సిగ్గుచేటన్నారు. ధర్నా లు చేసే విచారణ చేపడితే జైలుకు పోవాల్సింది మీరేనని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఐదేళ్ళలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన చాలక ధర్నాలకు దిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహిం చేది లేదన్నారు. దమ్ముంటే ప్రజా సంక్షేమాభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వంతో పోటీ పడాలని, చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టాను సారంగా నిందలు వేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు.


ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## ఆర్ఎస్.పెండేకల్లులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆర్.ఎస్.పెండేకల్లు జడ్పీ పాఠశాలలో 1994 నుంచి 1999 వరకు పదో తరగతి చదివిన విద్యా ర్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు హుసేన్‌సాహెబ్, భూపప్ప, రాముడు, తొగట సురేష్‌బాబు, శ్రీనివాసులు, బేగం,రంగ స్వామి, జాకీర్‌హుసేన్‌లను పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానిం చారు. 25ఏళ్ల తర్వాత ఒకే చోట చేరిన విద్యార్థులంతా తమ కుటుంబ పరిస్థితి విషయాలను ఒకరికొకరు చర్చించుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని పూర్వపు విద్యార్థులు తెలిపారు.


గురువులను సన్మానిస్తున్న దృశ్యం

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Hush! The child is asleep.**
1. Declarative 2. Affirmative
3. Negative 4. Exclamatory

**2. Choose the correct Exclamatory Sentence.**
1. What a witty answer did she gives!
2. What a nice picture is it!
3. How hot it is today!
4. How beautiful is she!

**3. Could you please hold my bag for a minute?**
1. Command 2. Advice
3. Request 4. Order

**4. Thank you.**
**In the given sentence the subject is :**
1. I 2. You
3. He/she
4. None of the above.

**5. Sit down.**
**The subject of the given sentence is :**
1. I 2. You
3. He/She
4. None of the above.

**6. Always keep your promise.**
1. Statement 2. Imperative
3. Wish 4. Prayer.

**7. Is he an Indian Citizen?**
1. "Wh" Question
2. Negative Imterrogation
3. Yes/No Question
4. Exclamatory sentence

**8. Be quiet or I will punish you.**
1. Imperative 2. Simple
3. Complex 4. Declarative

**9. May you always prosper in life!**
1. Possibility 2. Wish
3. Advice 4. Suggestion

**10.Kindly remember the date and time of our meeting.**
1. order 2. Advice
3. Request 4. Prayer

**11.In which sentence, each of the clauses conveys complete meaning :**
1. Complex 2. Compund
3. Complex – Compound
4. All the above.

**12.I got the book from the library, nevertheless, I had no time to read it.**
1. Simple 2. Complex
3. Compound – complex
4. Compound.

**13.Choose the simple sentence :**
1. Indu likes bananas but Bindu likes apples.
2. Rohit and Kohli starts the Indian innings.
3. I drank some milk and had a grilled Sandwich.
4. We stayed at home since the market was closed.

**14.A complex sentence should have :**
1. Only one finite verb.
2. a subordinate conjunction.
3. A coordinate
4. Two main clauses only.

**15.I ate some fruit. Make it negative interrogative.**
1. Didn't I eat any fruit?
2. Did I eat some fruit?
3. Did I not ate some fruit?
4. Don't I eat some fruit?

**16.I have a boiled egg. Make it negative.**
1. I have no a boiled egg
2. I don't have a boiled egg.
3. I didn't have a boiled egg.
4. I haven't have a boiled egg.

**17.I remember a friend of mine buying several pairs of shoes at a sale.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex – Compound.

**18.Such trips are very enjoyable though they are expensive.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex – Compound.




## Sentences

**19.We feel proud of our culture which is very great.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – Compound.

**20.A police man questioning the man. Choose the auxiliary verb to make an Yes/No Question.**
1. Does 2. Do
3. Is 4. Are

**21.The farmers who live in the village are honest.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – compound

**22.They were punished because they had come late.**
1. Compound-complex 2. Compound
3. Simple 4. Complex.

**23.Listen to me carefully, or leave the class.**
1. Simple 2. Complex
3. Compound 4. Declarative.

**24.Watching the enranged bull chasing him, he ran with all his might.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**25.The sun rose and the dog disappeared.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**26.All the people were shocked at the sight of this cold –blooded murder.**
1. Complex 2. Simple 3 . Compound
4. Complex-Compound.

**27.After the terrible tempest, the half-sunk sailing boat was unusable.**
1. Complex-Compound
2. Complex 3. Compound
4. Simple

**28.This is the peaceful place where I do morning walk every day.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex-Compound

**29. Who will follow the prime minister when he retires?**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**30.I hated the show but it has a large following.**
1. Simple 2. Complex
3. Complex-Compound 4. Compound

**31.Choose the incomplete statement.**
1. Nobody was inside.
2. that I have ever seen.
3. I was surprised.
4. She told me that she was my fan.

**32.Krishna's Mother asked me if I knew where he was.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**33.Despite the risk of being bullied, his parents insisted on his attending mainstream school.**
1. Simple 2. Compound
3. Complex-Compound 4. Complex.

**34.He taught me how to teach. (Interrogative)**
1. Does she teach me how to teach?
2. Did he teach me how to taught?
3. Did he taught me how to teach?
4. Did he teach me how to teach?

**35.His distraught mother couldn't bring herself to hold him until he was four months old.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**36.Choose the compound sentence.**
1. He is too fat to walk.
2. All but Rahul were present.
3. I have not seen for ten months.
4. I wrote to her, but she did not reply.

**37.Cows do not eat the grass. Make it interrogative.**
1. Do cows not eat the grass?
2. Don't cows eat the grass.
3. Do cows eat not the grass?
4. Don't cows not eat the grass.

**38.He does not run fast. (Positive)**
1. He ran fast 2. He runs fast.
3. He does runs fast
4. He did run fast.

**39.I want a medical advice. (Negative)**
1. I do not wanted a medical advice.
2. I did not want a medical advice.
3. I do not want a medical advice.
4. I did not wanted a medical advice.

**40.Did she hate fighting? (General)**
1. She hates fighting.
2. She hated fighting.
3. She hate fighting.
4. She will hated fighting.

**41.How beautiful it is! (Assertive)**
1. It is beautiful
2. It was very beautiful.
3. It is very beautiful
4. It is so beautifully.

**42.You have done a wonderful job! (Exclamatory)**
1. What a job you have done!
2. What a wonderful job have you done!
3. What a wonderful job you done have!
4. What a wonderful job you have done!

**43.Oh no! Karthik has failed in English. (Assertive)**
1. It was sad that Karthik has failed in English.
2. It is very sad that Karthik has failed in English.
3. It is sad that Karthik has failed in English.
4. It was very sad that Karthik has failed in English.

**ANSWERS**

1)4, 2)3, 3)3, 4)1, 5)2, 6)2, 7)3, 8)1, 9)2, 10)3, 11)2, 12)4, 13)2, 14)2, 15)1, 16)2, 17)1, 18)3, 19)2, 20)3, 21)2, 22)4, 23)3, 24)1, 25)3, 26)2, 27)4, 28)3, 29)2, 30)4. 31)2 32)2, 33)1, 34)4, 35)2, 36)4, 37)1, 38)2, 39)3, 40)2, 41)3, 42)4, 43)2



**Karthik Nitturu**
English Faculty
Anantapur .

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

## Kinds & Forms of Sentences

SENTENCES
(Continued from last week..)

**44.Mohan said that she was ill.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**45.The sun did not rise till nine. (Positive)**
1. The sun rises till nine.
2. The sun rised till nine.
3. The sun rose till nine.
4. The sun risen till nine.

**46.Don't you see the dark sky?**
1. General
2. Negative 3. Interrogative
4. Negative Interrogative.

**47.Let me write some quesitons.**
1. Statement 2. Advice
3. Imperative 4. Order

**48.No sooner had I Opened the door than the dog entered the room.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**49.Choose the conjunction that can be used to write a compound sentence.**
1. No sooner………than……….
2. Hardly………..when…………
3. Neither………..nor………..
4. Scarcely………. When…………

**50.Choose the conjunction that can be used to write a compound sentence.**
1. As 2. Since
3. If 4. So

**51.I am not only a singer but also a dancer.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**52.Do you know who I am?**
1. Simple 2. Complex
3. Compound 4. Complex – compound

**53.Having done my homework, I went out to play.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**54.It being a holiday, I took rest.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound.

**55.What he spoke on that occasion was unworthy of him.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound.

**56.Choose the simple sentence :**
1. If you are thirsty, you can drink buttermilk.
2. He will miss the train unless he runs fast.
3. Being tired, he lay down on the sofa.
4. She didn't go to school as she was ill.

**57.Choose the compound sentence.**
1. I could not stop laughing when she told jokes.
2. He wishes to become rich, therefore he works hard.
3. Tell me where you live.
4. Seeing the police, he ran away.

**58.Choose the complex sentence :**
1. When Savitri was 12, she was offered a role.
2. Madhu is a doctor and Sita, a nurse.
3. He confessed his crime.
4. Work hard or you will fail.

**59.Do not treat me as if I were a child.**
1. Simple
2. Complex-compound



3. Compound
4. Complex.

**60.Compound sentence should have :**
1. At least one subordinate clause.
2. At least one main clause.
3. Two main clauses.
4. Two main clauses with at least a subordinate clause.

**61.Why don't you take rest at home?**
1. 'wh' question. 2. Order
3. Suggestion 4. Wish.

**62.I don't know where he is working now.**
1. Affirmative
2. Imperative
3. Negative Interrogative
4. Negative statement.

**63.Choose the imperative sentence among the following :**
1. Do they play games?
2. Do we read books?
3. Do what I have said.
4. Do you come to the party?

**64.My mother is a house wife. Choose the suitable question to get above answer.**
1. What is your Mother?
2. Who is your Mother?
3. What is your Mother doing now?
4. Which work did she do?

**65.Vikram, run fast. This is a/an :**
1. Declarative Sentence
2. Statement
3. Imperative Sentence
4. Both 1 & 2

**66.I do work. (Negative)**
1. Don't work
2. I don't do work.
3. I didn't do work.
4. I don't did work.

**67.She does work. (Interrogative)**
1. Does she does work?
2. Doesn't she does work?
3. Does she work?
4. Does she do work?

**68.Choose the grammatically correct sentence.**
1. She did not does work.
2. I did not do work.
3. They do not did work.
4. It does not did work.

**69.Choose the grammatically incorrect sentence :**
1. I do not do work.
2. She does not do work.
3. We did not did work.
4. They do not do work.

**70.She did not write anything. (Interrogative)**
1. Didn't she writes anything?
2. Didn't she write something?
3. Did she not write everything?
4. Didn't she write anything.

**71."Caleb Gattengo" is related to :**
1. Silent way
2. Direct method
3. Total Physical Response
4. Audio-Lingual Method.

**72.James Asher lays importance on :**
1. Writing composition
2. Reading comprehension.
3. Listening Comprehension
4. Communication.

**73."General Service List" is related to :**
1. Grammar Translation Method
2. Natural Method
3. Bilingual Method
4. West's New Method.

**74.Bilingual Method is a combination of :**
1. Grammar Translation method & Audio Lingual method.
2. Direct method & Grammar Translation Method.
3. Direct Method & Audio Lingual Method
4. Total Physical Response & Audio Lingual Method.

**75.Which was established in 1900 AD?**
1. Grammar Translation Method
2. Direct Method
3. Bilingual Method
4. West's New Method.

**76.This technique is great for teachers with minimal resources.**
1. The Mime
2. Hot seat
3. Where shall I go?
4. What's my problem?

**77.These are used to improve pronunciation.**
1. Oral Presentation
2. Role play
3. Tongue Twisters
4. Crossword Puzzles.

**78.It is to guide the students from examples to rules.**
1. Inductive Method
2. Deductive Method
3. Selective Method
4. Suggestive Method.

**79.The method is used to increase the linguistic intelligence.**
1. Audio-lingual
2. Child-Centered 3. Bilingual
4. TPR

**80.This method believes in "Learning by doing".**
1. GTM
2. Direct 3. TPR
4. Suggestopedia

**81.Pluralistic Approach :**
1. Eclectic Approach
2. Structural Approach
3. Oral Approach
4. Situational Approach.

**82.Humanistic Approach :**
1. Eclectic Approach
2. Suggestopedia
3. Natural Approach
4. Communicative Approach.

**83.Text book method :**
1. Natural Method
2. Grammar Translation Method
3. West's New Method
4. TPR

**84.This hypothesis is related to the acquisition of grammatical structures :**
1. Monitor Hypothesis
2. Natural Order Hypothesis
3. Input Hypothesis
4. Affective Filter Hypothesis.

**ANSWERS**

44)2, 45)3, 46)4, 47)3, 48)2, 49)3, 50)4, 51)3, 52)2, 53)1, 54)1, 55)2, 56)3, 57)2, 58)1, 59)4, 60)3, 61)3, 62)4, 63)3, 64)1, 65)3, 66)2, 67)4, 68)2, 69)3, 70)4, 71)1, 72)3, 73)4, 74)2, 75)2, 76)1, 77)3, 78)1, 79)2, 80)3, 81)1, 82)2, 83)3, 84)2



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# తైక్వాండో విజేతలకు బహుమతులు



మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ బహుమతులు అందజేశారు. ఆదివారం కర్నూలు క్లబ్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడారంగ ప్రోత్సాహానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. చిన్నారులు అధిక సంఖ్యలో పోటీపడటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు పతకాలు, ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ట్రయల్ రన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ


రిహార్సల్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రారంభమయ్యే పిఎంటి, పిఇటి పరీక్షల నేపథ్యంలో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది, కొంతమంది యువకులతో జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ట్రయల్‌రన్ (రిహార్సల్) నిర్వహించారు. కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమై పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. దేహదారుఢ్య పరీక్షల దగ్గర ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా హైదరాబాద్ నుంచి వచ్చిన టైమింగ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆర్‌ఎఫ్‌ఐడీ సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాటు ఏయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుసేన్‌పీరా, క్రిష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసులు, డీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతమైన 51వ మెగా వైద్య శిబిరం



వైద్యుల వద్ద చికిత్సలు చేయించుకుంటున్న ప్రజలు, వైద్య చికిత్సల కోసం వేచివున్న ప్రజలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల తాలుకా సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో 51వ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న దస్తగిరిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. తన తండ్రికి ఉన్న 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నారని అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, మధుమేహం, ఊపిరితిత్తులు, గుండెజబ్బులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించి జబ్బులకు వైద్య సేవలు చేసి మందులను ఇస్తున్నామన్నారు. అనంతరం వైద్య చికిత్సలకు వచ్చిన వారికి ఉచిత అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

# పిఆర్‌టియు డైరీని ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పిఆర్‌టియు డైరీ ఉపాధ్యాయులకు విద్యా విషయాలు తెలుసుకొనడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు వై.రామ పక్కిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణా రావు, గోపాల్ రెడ్డి, విజయ రావు, జగదీష్ బాబు, వివిధ మండలాల నాయకులు పీరా సాహెబ్, కిరణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ.. మా గ్రామం వైపు చూడండి

**సిబ్బంది కొరత..సేవలకు ప్రజలు దూరం**
**నిర్మాణ దశలో నిలిచిపోయిన సచివాలయం**
**గ్రామ పంచాయితీ నందు అరకొరగా కొనసాగుతున్న సేవలు**


మునిముడుగు గ్రామ పంచాయితీ కార్యాలయం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** గత వైయస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రజలు ప్రభుత్వ సేవలను స్థానికంగానే గ్రామాలలో అందుకునేందుకు గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా, హెల్త్ క్లీనిక్‌లను నిర్మించడం జరిగింది. అయితే కొన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు అర్థాంతరంగా నిర్మాణ దశలో నిలిచిపోవడంతో ప్రజలు ప్రభుత్వ సేవలను అందుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండల పరిధిలో గల మునిమడుగు గ్రామంలో గ్రామ సచివాలయ నిర్మాణ దశలో నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు ప్రభుత్వం నుండి వచ్చే సేవలను, పథకాలు అన్ని అరకొరగా స్థానిక గ్రామ పంచాయితీ నందు లభిస్తున్నాయి. ఇదిఇలా ఉంటే మూలిగే నక్కపై తాటిమట్ట పడ్డట్టు అరకొరగా కొనసాగుతున్న సేవలకు గాను అక్కడి సిబ్బంది కొరతతో ప్రజలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు, ప్రభుత్వం నుండి లభించే సేవలకు ప్రజలు దూరంగా ఉన్నారనే చెప్పాలి. గ్రామ సచివాలయం నందు ప్రధాన విభాగాలైన డిజిటల్‌అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరితో పాటు మహిళా పోలీసు విభాగాలు ఖాళీగా ఉండటంతో గ్రామ ప్రజలు ఆయా విభాగాలకు చెందిన సేవలను వినియోగించుకోవడంతో అవస్థలు పడుతున్నారు.

**జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం :** గ్రామాలలో నెలకొన్న సమస్యలపై నిత్యం పర్యవేక్షించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం జాడేలేదంటూ గ్రామస్తులు వాపోతున్నారు. మండల యంత్రాంగం ఎప్పటికప్పుడు మండల పరిధిలోని ప్రజలకు అందాల్సిన సేవలు వారికి అందని పక్షంలో వాటిని పర్యవేక్షించి, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన మండల అధికారులు సైతం పట్టించుకోకపోవడం విడ్డూరం. అయితే మండల అధికారులు పట్టించుకోవడంలేదు కాస్తా జిల్లా అధికారులు అయినా మా గ్రామం వైపు చూసి, మేము పడుతున్న అవస్థల గురించి విచారించి, గ్రామంలో నెలకొన్న సచివాలయ సిబ్బంది కొరతపై ప్రత్యేక దృష్టిసారించాలని మునిమడుగు గ్రామస్తులు నంద్యాల జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# త్రాగునీటి, సాగునీటిని సక్రమంగా అందించండి: జేసీ బి.నవ్య


బ్యారేజీని పరిశీలిస్తున్నజేసీ బి.నవ్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సుంకేసుల బ్యారేజీ ద్వారా కర్నూలు జిలాలలోని ప్రజలకు తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా నీటిని అందించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సుంకేసుల బ్యారేజీని జేసీ ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సుంకేసుల బ్యారేజీలో చిన్నపాటి లీకేజీలు ఉన్నాయని, వాటిని అరికట్టి జిల్లాలోని ప్రజలకు తాగునీటి, సాగునీటిని అందించాలన్నారు. 15రోజులలోపు ఈ లీకేజీలను అరికడతామని ఇరిగేషన్ అధికారులు జేసీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో, కేసీ కెనాల్ డీఈ ప్రసాద్‌రావు, ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు ఊడిగం చేసి ప్రజలపై భారం మోపే పాలక పార్టీలకు గోరి కట్టాలి..

**భవిష్యత్తు ఎర్రజెండా పార్టీ దే**
**ఘనంగా సిపిఎం జిల్లా మహాసభలు ప్రారంభం**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామ్రేడ్ ఎంఎ గఫూర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కార్పొరేట్లకు ఊడిగం చేసి ప్రజలపైభారాలను మోపేకేంద్రంలోనిపాలక పార్టీ అయిన బిజెపికి, రాష్ట్రంలోని అధికార కూటమికి ప్రజలు గోరి కట్టే సమయం ఆసన్నమైందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ 23వ జిల్లా మహాసభలు పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో బహిరంగ సభ వరకు ర్యాలీ నిర్వహించారు. బహిరంగ సభ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సభలో మాట్లాడారు.రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని తాకట్టు పెట్టడంలో టీడీపీ వైఎస్ఆర్ జనసేన పార్టీలో మేమంటే మేము ముందున్నామంటూ ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి అమిత్ షా ముందు ఊడిగం చేస్తున్నారన్నారు. భారతదేశం సెక్యులర్ దేశమని, దానికి ప్రమాద వచ్చిందన్నారు. బిజెపి మొత్తం పేరుతోనే అధికారంలోకి వచ్చింది అన్నారు.2014 ఎన్నికల ముందు విదేశాల ఉన్న నల్లధనం తీసుకొచ్చి ప్రజల అకౌంట్లో లక్షల డబ్బు వేస్తానని, నేడు జిఎస్టి పేరుతో, ఇతర పన్నుల పేర్లతో వేలాది కోట్ల డబ్బు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. సంపన్నులైన ఆదా నీ అంబానీలకు పన్నులు రాయితీ ఇస్తున్నారని, దేశంలో కర్షకులకు కార్మికులకు రాయితీలు ఇవ్వకుండా భారాలు మోపుతున్నారు. దేశ పాలకులు కరెంటు గ్యాస్ నౌకాశ్రయాలు బ్యాంకులు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పచెప్పారని, ఇప్పుడు ఆదానీ అంబానీలకు గ్రామీణ ప్రాంత సంతల పై కూడా కనబడిందని, మరో 20 ఏళ్లలో నాటికి ఎమ్మిగనూరు సొంత మార్కెట్ను కూడా ఆదానీ అంబానీలు చేజిక్కించుకున్న ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. రాయలసీమ నుండి ముఖ్యమంత్రిలు కేంద్ర మంత్రులు ఐతున్నప్పటికీ రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకురావడంలోనూ, ప్రాజెక్టులు నిర్మించడంలోనూ ఘోరం విఫలం చెందారన్నారు. ప్రజలకు హానికరంగా ఉండే దేవనకొండ మండలం కప్పట్రాళ్ల వద్ద ఉన్న యురేనియం తవ్వకాలను వ్యతిరేకించి, దాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా ప్రకటించే వరకు పోరాడిన ఘనత కూడా సిపిఎం దే అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నిర్మల, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రామన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ రామకృష్ణ నారాయణ వెంకటేశ్వర్లు హనుమంతు గోవిందు అంజిబాబు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.. ఎస్సై సురేష్ బాబు

**పాములపాడు మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ బాబు అన్నారు.మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వర్క్ ఫ్రం హోం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయరాదన్నారు. మాదవ ద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యేసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

